# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 16-11-2016**

గ్రూపు 2 పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన టీఎస్‌పీఎస్‌సీని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అభినందించారు. కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి, ఇతర సభ్యులు, ఉద్యోగులకు సీఎం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఈ నెల 11, 13 తేదీల్లో నిర్వహించిన పరీక్షల కోసం ఏర్పాట్లు చేయడంలో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపారని సీఎం అన్నారు.

1032 గ్రూప్ 2 పోస్టుల కోసం జరిగిన పరీక్షకు 7.89 లక్షల మంది దరఖాస్తు చేశారు. 31 జిల్లాల్లోని 1916 కేంద్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష నిర్వహించింది.

దరఖాస్తు చేసిన వారిలో 64 శాతం మంది హాజరయ్యారు. ఇంత పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరైనప్పటికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్ష కేంద్రాలను గుర్తించడంతో పాటు ఇతర ఏర్పాట్లు చేశారని, సరైన కార్యాచరణ రూపొందించుకున్న టీఎస్‌పీఎస్‌సీ హైదరాబాద్ లో కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రతీ రోజు పరిస్థితిని సమీక్షించిందని సీఎం అన్నారు. 350 ప్రత్యేక బృందాలు ఈ పరీక్షల నిర్వహణలో పాలుపంచుకున్నాయని చెప్పిన సీఎం పరీక్షలు నిర్వహించిన రోజుల్లో కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని, పరీక్ష కేంద్రాలను సందర్శించారని అభినందించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**